క్లుప్తంగా

శివాలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజలో పాల్గొన్న కృష్ణచైతన్య

జే.పంగులూరు: మండల పరిధిలోని బైటమంజులూరు గ్రామంలో నూతనంగా పార్వతి సమేత మంజునాథేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ జరిగింది. కార్యక్రమానికి అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్, ఏపీ శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పాల్గొని భూమి పూజ చేశారు. గ్రామస్తుల సహకారంతో శివాలయం నిర్మాణం జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పండ్ల తోటలకు సబ్సిడీ

బల్లికురవ: ఉపాధి హామీ పథకంలో సన్న, చిన్నకారు రైతులకు నూరు శాతం సబ్సిడీపై పండ్లు, పూల తోటల సాగుకు చేయూత నిస్తున్నట్లు ఏపీవో బాలకృష్ణ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండ్ల తోటల్లో దానిమ్మ, సీతాఫలం, నేరేడు, గులాబి, మల్లె, మునగ తోటల సాగుకు చేమూత నిస్తున్నామని, అర్హులు పట్టాదారు పాస్‌పుస్తకంతో దరఖాస్తు చేసుకోవాలని ఏపీవో కోరారు.

గ్యాస్ లీక్, యువకుడికి తీవ్రగాయాలు

బల్లికురవ: బతుకుదెరువు కోసం రాష్ట్రాలు దాటి వలసవచ్చిన ఓ గ్రానైట్ కార్మికుడు గ్యాస్ లీకై పేలటంతో తీవ్రగాయాలపాలయ్యాడు. ఈఘటన శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని కొత్త మల్లాయపాలెం గ్రామ సమీపంలోని దుర్గా భవాని గ్రానైట్ పరిశ్రమలో జరిగింది. అందిన సమాచారం ప్రకారం.. మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన ధనాంజి విధులు ముగించుకుని వంట చేసేందుకు గ్యాస్ స్టౌ వెలిగించాడు. ఈక్రమంలో గ్యాస్ లీకై పేలటంతో తీవ్రగాయాలపాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు 108కి సమాచారం ఇవ్వటంతో సంతమాగులూరు వచ్చిన 108 ఈఎంటి నాగరాజుబాబు, పైలట్ రామాంజనేయులు ప్రథమ చికిత్స తదుపరి ఉన్నత చికిత్సకు నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో శుక్రవారం రాత్రి పర్చూరు సెబ్ సీఐ యశోదరదేవి తమ సిబ్బందితో కలిసి స్థానిక బలరాం కాలనీలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వఉంచిన 150 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అధికారుల వివరాల మేరకు బలరాం కాలనీలో నివాసం ఉండే ఇద్దరు అన్నదమ్ముళ్లలో అన్న అద్దంకిలోనూ, తమ్ముడు యద్దనపూడి మండలం అనంతవరంలోని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ కలసి మద్యం బాటిళ్లను కాలనీలోని ఓ ఇంట్లో రహస్యంగా దాచి ఉంచి మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నారని స్థానికుల సమాచారంతో అధికారులు తనిఖీ చేయగా విషయం వెలుగు చూసింది. స్వాధీనం చేసుకున్న బాటిళ్లను సీఐ పర్చూరు తరలించినట్లు స్థానికుల సమాచారం. ఈ విషయమై సీఐను వివరణ కోరగా బాటిళ్లు స్వాధీనం చేసుకున్న విషయం నిజమేనని శనివారం వివరాలు వెల్లడించనున్నట్లు చెప్పడం గమనార్హం. అలాగే జొన్నతాళి గ్రామంలో శివరాత్రి బాలకృష్ణ నుంచి 48 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.



చీరాల మండల పరిషత్ కార్యాలయం



దేవినూతల గ్రామ సచివాలయం

మొండి బకాయిలకు మోక్షం..

- ఇంటి పన్నుల వసూళ్లకు గ్రామాల్లో ప్రత్యేక చర్యలు
- అధికారులకు ఆదేశాలు

చీరాల టౌన్: దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర చాలా కీలకం. ఏదేశమైనా ప్రగతి సాధించాలంటే అది కిందిస్థాయిలో నుంచి జరిగితేనే సాధ్యం అవుతుంది. పంచాయతీలు అభివృద్ధి చెందాలన్నా.. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు నెలనెలా చెల్లించాలన్నా ఇంటి పన్నులే కీలకం. సకాలంలో పన్నులు వసూళ్లు చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారుల తరచూ ఆదేశాలు జారీ చేస్తుంటారు. దీంతో మండల అధికారులు పన్నుల వసూళ్లకు గ్రామాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నారు. పంచాయతీ కార్యదర్శుల నేతృత్వంలో బిల్ కలెక్టర్లతో పాటు సచివాలయాల ఉద్యోగులతో కలిసి పన్ను వసూళ్లకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు.

చీరాల డివిజన్ పరిధిలో ఉన్న మండలాలు..

బల్లికురవ	సంతమాగులూరు
చినగంజాం	అద్దంకి
కొరిశపాడు	పర్చూరు
యద్దనపూడి	చీరాల
ఇంకొల్లు	జే. పంగులూరు
వేటపాలెం	కారంచేడు
మార్టూరు	

డివిజన్ల వారీగా..

చీరాల డివిజన్ పరిధిలో ఉన్న చీరాల డివిజన్ పరిధిలోని చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో ఉన్న 13 మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూళ్లకు డీఎల్‌పీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. చీరాల డివిజన్ పరిధిలో బల్లికురవ, సంతమాగులూరు, చినగంజాం, అద్దంకి, కొరిశపాడు, పర్చూరు, యద్దనపూడి, చీరాల, ఇంకొల్లు, జే పంగులూరు, వేటపాలెం, కారంచేడు, మార్టూరు మండలాలు ఉన్నాయి. డివిజన్ పరిధిలోని13 మండలాల్లో 222 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ 13 మండలాలకు సంబంధించి 2023–24లకు రూ.28,73,49,356 కోట్లు డిమాండ్ ఉంది. దీనిలో డివిజన్‌లో రూ.17,54,97,438 కోట్లు వసూలు చేశారు. డివిజన్లో జిల్లా పరిధిలోనే చీరాల డివిజన్ ఇంటి పన్నుల వసూళ్లలో వెనుకబడి ఉంటడంతో జిల్లా అధికారుల ఆదేశాలతో గ్రామాల్లో బృందాలను ఏర్పాటు చేశారు. ఈ నెలాఖరు కల్లా డివిజన్‌లో ఇంటి పన్నుల వసూళ్ల 100 శాతం పూర్తి చేసేందుకు అన్నీ విధాల పనిచేస్తున్నారు అధికారులు. ఇంకా డివిజన్‌లో రూ.11,50,73,029 కోట్లు ఇంటి పన్నులు వసూళ్ల చేయాల్సి ఉంది. డివిజన్‌లో మార్చి 5వ తేదీనాటికి కేవలం 64.6శాతం మాత్రమే పన్నుల వసూళ్ల చేశారు.

వసూళ్లలో వెనుకబడిన సిబ్బంది..

చీరాల డివిజన్‌లో ఉన్న అన్నీ గ్రామ పంచాయతీలకు పంచాయతీ సిబ్బంది, బిల్లు కలెక్టర్లు ఇతర సిబ్బంది ఉన్నప్పటికీ పాత బకాయిలను వసూళ్ల చేయటంలో వెనుకబడ్డారు. అధికారులు పన్ను వసూళ్ల చేయించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. నెలాఖరులోపు ఇంటిపన్నులు నూరుశాతం వసూలు చేసేందుకు పంచాయతీ సెక్రటరీ, వలంటీర్లు, బిల్ కలెక్టర్లతో ఇంటింటా సందర్శన చేస్తున్నారు. ప్రతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇంటి పన్ను వసూళ్లపై పర్యవేక్షిస్తూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పన్నులు వసూలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఇంటిపన్ను వసూళ్లు వందశాతం పూర్తి చేయాలని ఆదేశిస్తుండటం, పాత బకాయిలను సైతం మొండి బకాయలను వసూళ్లు చేయడంలో శ్రద్ధ తీసుకుంటున్నారు.

> **నెలాఖరులోగా నూరుశాతం వసూళ్లకు చర్యలు..**
>
> గ్రామాల్లో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ విధిగా ఇంటిపన్నులు చెల్లించాలి. పంచాయతీల అభివృద్ధికి పన్నులు విఘాతం కాకూడదు. ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. వలంటీర్లు విధిగా వారి పరిధిలో ఇంటి పన్నులు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలి. పంచాయతీల కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, వలంటీర్లు ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నెలాఖరు కల్లా డివిజన్‌లోని 13 మండలాల్లో నూరుశాతం పన్నులు వసూళ్లు చేయాలని ఆదేశించాం.
>
> – కే. శ్రీనివాసరావు, డివిజినల్ పంచాయతీ అధికారి, చీరాల

పాండురంగస్వామి ఆలయంలో ఆమంచి పూజలు



పూజలో పాల్గొన్న ఆమంచి

మార్టూరు: మండల కేంద్రం మార్టూరు బలరాం కాలనీ సమీపంలోని రుక్మాబాయి సమేత, ప్రసన్నాంజనేయ పాండురంగస్వామి ఆలయంలో పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ శుక్రవారం ప్రత్యేకపూజలు నిరర్వహించారు. ఆలయ 8వ వార్షికోత్సవం సందర్భంగా హాజరైన ఆమంచికి వేద పండితులు, ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక బీసీ నాయకుడు అడకా గంగయ్య నివాసంలో మండల నాయకులతో సమావేశం అయిన ఆమంచి ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయం కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. అంబేద్కర్ కాలనీలో నాయకులతో కలసి పర్యటించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఆర్బీకేలు, సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు భవన సముదాయాలను ఆయన పరిశీలించారు.

పంట కాల్వల పూడికతీత పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న చైర్మన్ శ్రీనివాసరావు

వేటపాలెం: వేసవిలో పంట కాలవల పూడిక తీత పనులు చేపట్టాలని మండల వ్యవసాయ అడ్వైజరీ బోర్డు చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు సూచించారు. మండల పరిధిలోని కొత్తపేట రైతు భరోసా కేంద్ర పరిధిలో మండల అడ్వైజరీ బోర్డు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాల్వల్లో పేరుకు పోయిన పూడికలు తీయడం ద్వారా సాగు నీరు సకాలంలో అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం అన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యశాఖ అధికారులు మాట్లాడుతూ అక్వాజోన్, నాన్ అక్వాజోన్, అక్వా లైసెన్స్‌ల గురించి వివరించారు. రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంచి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏవో ఐ కాశీవిశ్వనాథ్, వీఏఏస్‌లు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు సన్మానం



డిపో మేనేజర్‌ను సన్మానిస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు

చీరాల అర్బన్: చీరాల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పని చేస్తున్న జే శ్యామల నెల్లూరు జోన్ పరిధిలో ఉత్తమ డిపో మేనేజర్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం చీరాల ఆర్టీసీ బస్టాండ్‌లో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆమెకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరిని ఆమె గౌరవ మర్యాదలతో పలకరిస్తుంటారన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డిపో మేనేజర్ శ్యామలను యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తులసి శ్రీనివాసరావు, పి.దయాబాబు, రవి, డి.ప్రవీణ్, అనిల్, కెసి రాజు, సాంబయ్య, మహిళా కండక్టర్లు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ లావాదేవీతో నగదు చోరీ

చినగంజాం: ఆన్‌లైన్ లావాదేవీ పేరుతో అగంతకులు నగదు దోపిడీ చేశారు. ఈఘటన శుక్రవారం చినగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో మండలంలోని చినగంజాం, కడవకుదురు గ్రామాల్లో చోటు చేసుకుంది. ఎస్సై కట్టా అనూక్ వివరాల మేరకు.. గుర్తు తెలియని వ్యక్తులు ముందుగా కిరణాషాపులను లక్ష్యంగా చేసుకొని షాపు యజమానులను మోసానికి పాల్పడ్డారు. రద్దీగా ఉన్న దుకాణంలోకి కిరాణా సామాను సరుకుల చీటిని ఇచ్చి కట్టమంటారు. ఆ సమయంలో తన వద్ద నగదు లేవని ఫోన్‌పే చేస్తానని, ఒక రూపాయి నా నంబర్‌కు పంపించాల్సిందిగా కోరతారు. దుకాణదారులు ఫోన్‌పే చేసే సమయంలో వారి నాలుగు అంకెల పాస్‌వర్డ్‌ను రహస్యంగా గమనించి గుర్తుపెట్టుకుంటారు. ఫోన్ పే పనిచేయడం లేదని మా వాళ్లకు మీ నంబరు పంపి నగదు తెప్పించుకుంటానని నమ్మబలికి ఫోన్‌ను తీసుకొని వారి సంబంధీకుల ఖాతాలోకి నగదు పంపించుకుంటారు. అటు తరువాత అతడు ఇప్పుడే బయటకు వెళ్ల వస్తానని చెప్పి వీరు ఆన్‌లైన్‌లో నగదు అకౌంట్ చూసుకునేలోగా అక్కడి నుంచి పారిపోతారు. ఈ మాదిరిగా మండలంలోని కడవకుదురు గ్రామంలో ఓ మహిళా దుకాణదారురాలిని మోసగించి ఫోన్‌పే ద్వారా రూ.4 వేలు, జీపే ద్వారా మరో రూ.17 వేలు, మొత్తం రూ. 21 వేలు, చినగంజాం గ్రామంలో ఓ దుకాణదారుడి నుంచి రూ. 10 వేలు మోసగించి దొంగిలించి పరారయ్యారు. మోసపోయామని గుర్తించిన దుకాణదారులు స్థానిక పోలీస్ స్టేషన్ ఆశ్రయించారు. బాధితుల నుంచి వివరాలు సేకరించిన ఎస్సై అనూక్ వారి ఫోన్‌లోని ఆప్షన్ ద్వారా సంబంధిత ఆన్‌లైన్ నిర్వాహకులకు రిపోర్టు చేయగా, వారు ఈ నెల 15వ తేదీలోగా నగదు రికవరీ చేసి వారి అకౌంట్‌కు జమ చేస్తామని చెప్పడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు. ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్‌లో నగదు లావాదేవీలు చేసేటప్పుడు పాస్‌వర్డ్‌లను పరాయి వ్యక్తులకు తెలిసేలా కాకుండా గోప్యంగా నిర్వాహణ చేయాలని ఎస్సై సూచించారు. ఇలాంటి మోసాలు జరిగినప్పుడు వెంటనే 1930కి కాల్ చేయాలని ఆయన కోరారు.

లారీని ఢీకొన్న కారు

మార్టూరు: లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈఘటన మార్టూరు సమీపంలోని కోనంకి వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. హైవే అంబులెన్స్ సిబ్బంది వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా మడనూరు మండలం ఉప్పలూరు గ్రామానికి చెందిన ఎం సంజీవరెడ్డి తన సొంత పనుల నిమిత్తం మరో ఇద్దరితో కలిసి కారులో గుంటూరు వచ్చి తిరిగి తన స్వగ్రామానికి వెళ్తున్నాడు. కోనంకి సమీపంలోకి రాగానే జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా ఆగడంతో కారు లారీని ఢీకొట్టాడు. ప్రమాదంలో కారు ముందు సీటులో కూర్చొన్న సంజీవరెడ్డి తలకు బలమైన గాయమైంది. సమాచారం అందుకున్న హైవే సిబ్బంది క్షతగాత్రుడిని మార్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

19న జాగో ముస్లిం, చలో చీరాల

మార్టూరు: ఆంధ్రప్రదేశ్ ముస్లిం, మైనారిటీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ చీరాలలో నిర్వహించనున్న జాగో ముస్లిం చలో చీరాల కార్యక్రమాన్ని ముస్లింలు విజయవంతం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు. స్థానిక గన్నవరం రోడ్డులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు షేక్ జాఫర్ అలీ, సయ్యద్ కరిముల్లా, గడ్డం మస్తాన్‌వలి,జానీ, రఫీ, అహ్మద్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

అద్దంకి: ఏపీ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని బంగ్లారోడ్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా నేతలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేశ్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్జేడీ యూ దేవపాలన, మాజీ బ్యాంక్ మేనేజర్ టీ బాబూరావు, సీహెచ్ నాగేశ్వరరావు, బుజ్జిబాబు, అంకం నాగరాజు, యర్రమోతు శంకరరావు, రోశయ్య, శ్యామ్, జ్యోతి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపే మన లక్ష్యం



ఓట్లు అభ్యర్థిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



ఇనగల్లులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కొరిశపాడులో ప్రచారం చేస్తున్న నాయకులు



దగ్గుబాడులో ఎన్నికల ప్రచారంలో ..



కోలలపూడిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



ఇంకొల్లులో ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు



చినగంజాంలో కరపత్రాలు పంపిణీ నాయకులు



యద్దనపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

- ముమ్మరంగా వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

అద్దంకి/మేదరమెట్ల: వైఎస్సార్ సీపీ తరుపున పోటీ చేస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలను గెలిపించాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. ఆయన గురువారం పట్టణంలోని బెల్‌అండ్ బెనెట్, భవిష్యా, భావ్యం, పీడీసీసీ బ్యాంకు, ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఆర్కిడ్స్, సాయి పబ్లిక్ స్కూళ్లలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రథమ ప్రాధాన్యత ఓటును శ్యామ్ ప్రసాద్‌రెడ్డికి వేసి గెలిపించాలన్నారు. పేరు ఎదుట ఎన్నికల బూత్ సిబ్బంది అందజేసిన పెన్నుతో ఒకటి అనే అంకెను వేయాలని చెప్పారు. నిరుద్యోగ యువత కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సహాయ సహకారాలను గుర్తుంచుకోవాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. మేదరమెట్లలో సర్పంచ్ బొనిగల ఏలీశమ్మ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు.

పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి..

కారంచేడు/పర్చూరు/మార్టూరు: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చంద్రశేఖరరెడ్డిలకు అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని దగ్గుబాడు మాజీ సర్పంచ్, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్ అన్నారు. మండలంలోని దగ్గుబాడు గ్రామంలోని ఎమ్మెల్సీ ఓటర్లను కలసి ఆయన ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు షేక్ మౌలాలీ, నాయకులు గేరా మాణిక్యరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం..

☛ పర్చూరు మండల పరిధిలోని ఇనగల్లు, అన్నంబొట్లవారిపాలెం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు పార్టీ కార్యకర్తలతో కలిసి పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి గెలిపించాలని శుక్రవారం ప్రచారం చేశారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కఠారి అప్పారావు, ఇనగల్లు సర్పంచ్ నరిశెట్టి విపిన్‌బాబు, సంగీత నృత్య అకాడమీ డైరెక్టర్ యద్దనపూడి హరిప్రసాద్, నరిశెట్టిబాబు, పర్చూరు ఉపసర్పంచ్ గాదె సురేష్, జీ భాస్కర రావు, నియోజకవర్గ మహిళా సంఘ కన్వీనర్ గోరంట్ల శివకుమారి పాల్గొన్నారు.

☛ ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం మార్టూరు మండలంలో పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కోలలపూడి పరిసర గ్రామాల్లోని ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లకు స్లిప్పులు అందించి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కోలలపూడి, వలపర్ల గ్రామాల పార్టీ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యద్దనపూడి/చినగంజాం: జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో యద్దనపూడి, పూనూరు గ్రామాల్లో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ముమ్మరంగా ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ ధూళిపాళ్ల వేణు, సర్పంచ్‌లు వల్లేరు రేణుక బాలకోటేశ్వరావు, మేకా సుధాకర్, రావూరి వేణు, గోరంట్ల సాంబయ్య, మువ్వల రాంబాబు, మారెళ్ల శ్రీధర్, కోడూరి నాగరాజు, పోపూరి శ్రీను, తూబాటి వెంకటేష్, దుగ్గినేని కోటేశ్వరావు, పావులూరి శ్రీనివాసరావు, పఠాన్ అయూబ్‌ఖాన్, దరువూరి వీరయ్య, అక్కయ్య పాల్గొన్నారు.

☛ ఇంకొల్లు మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం రాత్రి ఇంకొల్లు పంచాయతీ పరిధిలోని హనుమోజీపాలెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, వైస్ ఎంపీపీ తూమాటి చలమయ్య, యేజర్ల సైమన్ బాబు, బండారు సింగయ్య, కొమ్మూరి మోహన్, బండారు రవి, వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, చేగూడి ప్రేమచంద్, తూమాటి అనిల్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

☛ చినగంజాం, సోపిరాల, అంబేద్కర్ నగర్‌లలో వైఎస్సార్ సీపీ నాయకుల ఎమ్మెల్సీ అభ్యర్థుల కోసం పర్యటించి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆమంచి వెంకట సుబ్బారావు, పల్లపోలు లక్ష్మీనారాయణ, ఏ శ్రీరామకృష్ణ , ఎస్ రామకృష్ణ, పాదర్తి ప్రకాష్, వెంకట రామారావు, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్‌షా, ఎం రామాంజనేయులు, సుభాని, శ్రీనివాసరావు, దానియేలు, బాలు పాల్గొన్నారు.